విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 22 మార్చి 2024 8 పేజీలు

ఉపాధిగా మారిన
ఎన్నికల ప్రచారం



- ప్రచారానికి మారిన శైలి
- డబ్బులిస్తేనే వస్తున్న జనం
- రోజువారి కూలీలుగా మారిన సొంత పార్టీ కార్యకర్తలు
- మహిళలకు రూ.500, పురుషులకు సాయంత్రానికి మద్యం
- హడలెత్తిపోతున్న అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎన్నికల ప్రచారం కొంతమందికి ఉపాధిగా మారింది. పైసలిస్తేనే జనం ప్రచారానికి తరలివస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సొంత పార్టీ కార్యకర్తలైన సరే రోజువారి డబ్బులిస్తేనే పార్టీ జెండా పట్టుకుంటాం. లేదంటే ఏదొక కారణం చెప్పి తప్పుకుంటాం అన్న రీతిలో ప్రచార కార్యకర్తలు ఉండగా ప్రచారానికి జనం కావాలి కాబట్టి తప్పక డబ్బిచ్చి జెండాలు మోపించుకునే పరిస్థితులు అభ్యర్థులు ఉన్నారు. ఎన్నికల షెడ్యుల్‌కు ఇంకా 50 రోజులు సమయం ఉండటంతో రోజువారీగా జనాలను ప్రచారానికి మలుచుకునేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు హడలెత్తిపోతున్నారు. గతంతో పోల్చుకుంటే ఎన్నికల ప్రచార శైలి కూడా మారిపోయింది. గతంలో ఎన్నికల ప్రచారానికి ఆయా పార్టీ కార్యకర్తలే స్వచ్ఛందంగా తరలివచ్చేవారు. జెండా పట్టుకొని తమ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అహర్నిశలు పనిచేసేవారు. పార్టీనే దైవంగా భావించి పార్టీకి కట్టుబడి పనిచేసేవారిని గతంలో చూశాం. నేడు దానికి భిన్నంగా ప్రచారశైలి మారింది. సొంత పార్టీ కార్యకర్తలైనా సరే జెండాలు మోయాలంటే డబ్బు తప్పనిసరి అన్న రీతిలో ప్రస్తుత ప్రచారం జరుగుతుంది. పట్టణ, మండల, గ్రామాలు అనే తేడా లేకుండా రోజువారీగా జనాలకు కూలీ డబ్బులు మాదిరిగా డబ్బులిస్తేనే జెండా పట్టుకొని నాయకులతో ప్రచారంలో పాల్గొంటున్నారు. లేకుంటే జనాలు రావడం లేదు. దీనిని గమనించిన అభ్యర్థులు చేసేదేమిలేక రోజువారీగా డబ్బులిచ్చి వారు పాల్గొనే డివిజన్ లేదా గ్రామాల్లో కార్యకర్తలను పిలిపించుకొని ప్రచారం చేస్తున్నారు. వీటికి ప్రత్యేక ముఠా మేస్త్రిలుగా కొంతమంది వ్యవహరిస్తున్నారు. ఈరోజు ఫలానా ఏరియాలో ఎన్నికల ప్రచారం ఉంది. ఇంతమంది కార్యకర్తలు కావాలని ఆ ముఠామేస్త్రిని కలిసి డబ్బులిస్తే తప్ప వారు ప్రచారానికి రాని పరిస్థితి నెలకొంది. రోజువారీగా వచ్చేవారికి రోజుకు రూ.300 నుంచి 500 వరకు డబ్బులు ముట్టచెబుతున్నారు. మగవారికైతే సాయంత్రానికి రూ.200 డబ్బులు ఒక క్వార్టర్ మందు తప్పనిసరిగా

మిగతా 2లో ...

ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమీషన్‌ను ఆదేశాల ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఎస్పీ గురువారం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవటమే లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలు, అభ్యర్థులు, నాయకులు శాంతి భద్రతకు సహరించాలని ఎస్పీ తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులకు, అభ్యర్థులకు ఎస్పీ వకుల్‌జిందాల్ పలు సూచనలు చేశారు.

సభలు సమావేశాల నిర్వహణకు నియమాలు

సభ నిర్వహించే ప్రదేశం, సమయాన్ని పోలీసులకు ముందుగా తెలియ జేయాలి. సభ ఏర్పాటు విషయంలో నిషేధాత్మక, నిర్బంధాత్మక ఆదేశాలు ఉండకూడదు. సభల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించేందుకు ముందుగానే సంబంధిత అధికారికి లిఖితపూర్వకంగా అభ్యర్థన సమర్పించి అనుమతి పొందాలి. సమావేశాలు భగ్నం చేయడం శాంతిని భంగం కలిగిన విధంగా ప్రయత్నించే వ్యక్తులపై కఠిన చర్యలు ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని

మిగతా 2లో ...

ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం వద్దు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం ఉండరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు.అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో గురువారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలలోనైనా ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు ప్రభుత్వ ఉద్యోగులను బదిలీలు, డిప్యూటేషన్‌పై పంపడం వంటివి ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్ఐసి పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 12,927 మంది ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను పోర్టల్‌లో పొందుపరిచామన్నారు. మిగిలిపోయిన వారి వివరాలను తక్షణమే నిక్షిప్తం చేయాలని

మిగతా 2లో ...

దళిత విద్యార్థిని చితకబాదిన టీచర్

- ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థి
- కర్రలతో 50 దెబ్బలు కొట్టాడని చెపుతున్న బాధితుడు
- గదిలో తలుపులు వేసి మరో ఇద్దరి ఉపాధ్యాయుల సమక్షంలో కొట్టాడంటూ వెల్లడి
- యాజమాన్యంతో మాట్లాడుకోవాలని రూరల్ సీఐ శ్రీహరి ఉచిత సలహాలు
- భగ్గుమంటున్న దళిత సంఘాలు, కుటుంబీకులు

విశాలాంధ్ర - బాపట్ల : దళిత విద్యార్థిని టీచర్ విచక్షణారహితంగా చితకబాదిన సంఘటన బాపట్లలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుడు అతని కుటుంబీకులు, స్నేహితుల నుంచి సేకరించిన వివరాల మేరకు బాపట్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన బొనిగల నవదీప్‌కుమార్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న కొత్తమాసు బాలాజీ నవదీప్‌పై వ్యక్తిగతంగా కక్షపెంచుకుని మానసికంగా పలుమార్లు కొన్ని నెలలుగా వేధిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు నవదీప్‌ను రూమ్‌లోకి పిలిచి తలుపులు వేసి లావుగా ఉన్న కర్రను తీసుకుని సుమారు 50 దెబ్బల మేర నవదీప్ ఒంటిపై విచక్షణారహితంగా కొట్టినట్లు బాధితుడు వాపోయాడు. అదే సమయంలో మరో ఇరువురు ఉపాధ్యాయులు అక్కడే ఉండి చూస్తున్నారే కానీ ఎవరూ కూడా ఆపలేదన్నారు. ఉపాధ్యాయున్ని నన్ను కొట్టవద్దు సార్ అంటూ వేడుకొన్న కనికరం లేకుండా కర్రతో తనకు ఇష్టం వచ్చినట్లు అలిసిపోయే వరకు కొడుతూనే ఉన్నాడని బాధితుడు తెలిపారు. మీకు చదువులు ఎందుకురా మీరు అసలు ఎందుకు చదువుతారు రా మీకు చదువు రాదురా మీ వల్ల మా కాలేజీ పరువుపోతుంది ఎందుకు వస్తారురా అంటూ ప్రతి మాట మాటకు కొడుతున్నాడని తెలిపారు. మీ కులం వాళ్లకు చదువు అబ్బదురా ఎంత చదివినా ఇంతేరా మీరు అంటూ దారుణంగా కొట్టాడని బాధితుడు విలపించాడు. ఉపాధ్యాయుడు బాలాజీ కొట్టిన దెబ్బలకు కర్ర విరిగిపోగా అదే కర్రతో పొట్టలో పొడవబోతుండగా చేయి అడ్డుపెట్టానని దీంతో ప్రాణాపాయం నుంచి భయటపడ్డానన్నారు. కళాశాల గదిలో సుమారు 2 గంటల పాటు విచక్షణారహితంగా తిడుతూ దారుణంగా కొడుతూనే ఉన్నాడని బాధితుడు వాపోయాడు.

- విద్యార్థిని పరామర్శించిన దళిత, ప్రజా సంఘం నేతలు, విద్యార్థి సంఘాలు

బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థి నవదీప్‌కుమార్‌ను పలు దళిత, ప్రజాసంఘాల నేతలు

మిగతా 2లో ...

అతిక్రమిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

తప్పవని తెలిపారు.

- ర్యాలీలు నిర్వహణకు నియమాలు

ర్యాలీ నిర్వహించే కార్యక్రమం వివరాలు, ప్రారంభించే సమయం, ప్రదేశం, వెళ్లే మార్గం, ముగింపు సమయం, ప్రదేశం విషయాలను ముందుగానే నిశ్చయించుకోవాలి. స్థానిక పోలీస్ అధికారులకు నిర్వాహకులు ముందుగానే తెలియజేసి ఊరేగింపు సాగే ప్రదేశాల్లో ఏవైనా నిర్బంధాత్మక ఆదేశాలు అమలులో ఉన్నాయా అనేది సరిచూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు నిర్బంధాలను జాగ్రత్తగా అనుసరించి అభ్యర్థులు వేరువేరు రాజకీయ పార్టీలు ఒకే మార్గంలో ఊరేగింపు తలపెట్టినప్పుడు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో సంప్రదింపులు జరపాలి. ఊరేగింపులో పాల్గొనే వ్యక్తులు ప్రమాదకర వస్తువులు వెంట తెచ్చుకోకుండా రాజకీయ పక్షాలు అభ్యర్థులు బాధ్యత వహించాలి. రాజకీయ పార్టీల సభ్యుల, నాయకుల దిష్టి బొమ్మలను దహనం చేయటం వ్యతిరేక ప్రదర్శన రూపాలను నిర్వహించరాదు.

- సాధారణ ప్రవర్తన నియమావళి ఇలా

ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఓట్లను పొందడం కోసం ఇదివరకే ఉన్న విభేదాలను మరింత పెంచేలాగా పరస్పర విద్వేషాన్ని రగిల్చే విధంగా కులాలు, జాతులు మధ్య మతపరమైన, భాషాపరమైన స్థానిక పరమైన ఉద్రేకాలను కలిగించే ఏ విధమైన కార్యకలాపాలను ఏ పార్టీ అభ్యర్థులు నిర్వహించరాదు. ఓట్ల కోసం కుల మతపరమైన, భావాలపరంగా అభ్యర్థన చేయకూడదు. ఓటర్లకు లంచం ఇవ్వటం, బెదిరించటం, ప్రలోభాలకు గురి చేయడం, అసలు వ్యక్తులు బదులుగా ఇతరులను ఓటరుగా చేయటం చేయకూడదు. ఎన్నికల ప్రచారం కోసం మసీదులు, చర్చిలు, దేవాదాయాలు ఇతర ఆరాధన ప్రదేశాలను, పాఠశాలలను వేదిక ఉపయోగించకూడదు.

- ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దీనికి కావాల్సిన ప్రతి విధమైన రక్షణ ఏర్పాట్లను పోలీస్ శాఖ తరపున శక్తి వంచన లేకుండా అందజేస్తామని ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ హక్కుని వినియోగించుకోవచ్చని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు.

ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారం బాగా జరగాలంటే డబ్బు ఖర్చుపెట్టక తప్పని పరిస్థితి నెలకొంది. అభ్యర్థి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తుంటే డబ్బులు తీసుకున్న కార్యకర్తలు ఎక్కడ చెట్టు కనిపిస్తే అక్కడ సేద తీరుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలకు దాదాపు అద్దె కార్యకర్తలే ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆయా రాజకీయ పార్టీలు ముద్రించిన కరపత్రాలను ప్రతి ఇంటికి ఇవ్వడం కన్పించిన వారందరికీ పంపిణీ చేయడం వీరిపని. పోటీలో ఉన్న అభ్యర్థి, వారి కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి దండంపెట్టి ఓట్లు అభ్యర్థించడం ఇదే పనిగా ఎన్నికల ప్రచారం జిల్లా వ్యాప్తంగా జరుగుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో నాల్గవ విడతలో ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేయడంతో రాజకీయ పక్షాల నేతలు దీక్షా పద్దారు. మొదటి దశలో ఎన్నికలు జరుగుతాయనే భావంతో పలువురు అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. అయితే ఎన్నికల కమిషన్ నాల్గవ విడతలో రాష్ట్రంలో ఎన్నికలు జరిపేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో షెడ్యూల్ విడుదల చేసిన సమయం నుంచి పోలింగ్ సమయం వరకు 60 రోజులు సమయం ఉండటంతో బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. రోజువారీగా ఎన్నికల ప్రచారానికి కూలీలను ఆశ్రయించక తప్పడం లేదు. వారికి భోజనాలు, టిఫిన్‌లు, టీలు, డబ్బులు, మద్యం, వంటివి అందించాల్సిన అవసరం అనివార్యంగా మారిపోయింది. మరోపక్క ఇతర పార్టీల్లో ఉన్న కొంతమంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ వైపు మలుచు కునేందుకు వారికి తులమో ఫలమో డబ్బులు ముట్టచెప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు. దీనికి పార్టీ పట్ల అభిమానంతో ఇతర పార్టీల నుంచి వలస వస్తున్నారని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు లోలోపల పక్కపార్టీ వారికి డబ్బులిచ్చి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని లోలోపల బాధపడుతున్న సందర్భాలు లేకపోలేదు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఎన్నికల సమయం దగ్గరపడే కొద్ది పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందోనన్న ఆందోళనలో అభ్యర్థులు ఉన్నారు.

పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ (మానిటరింగ్) పకడ్బందీగా జరగాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్‌తో కలసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి సీ విజిల్, ఎక్స్పెండీచర్, స్వీప్, సువిధ సెల్, మీడియా మానిటరింగ్ సెల్ తదితర విభాగాలను పరిశీలించారు. సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ (మానిటరింగ్) పకడ్బందీగా జరగాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేయడం ప్రారంభమైనదన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూము లో సీవిజిల్, కంప్లైంట్ రిసెప్షన్ యూనిట్ మరియు 1950 కాల్ సెంటర్, ఫీల్డ్ మానిటరింగ్ యూనిట్ అండ్ ఎంసిసి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, పర్మిషన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలకు సంబంధించి 14 మంది నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా కచ్చితంగా అమలు అయ్యేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవడం జరుగు చున్నదన్నారు. సీ విజిల్ యాప్‌లో మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటోలు, వీడియో ల ద్వారా ఈ యాప్ ద్వారా ప్రజలు పిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఈ యాప్‌లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు 1950 కాల్ సెంటర్ నెంబర్‌కు కూడా ఫిర్యాదులను చేయవచ్చని అన్నారు. ఇప్పటి వరకు వివిధ అంశాలపై 56 పిర్యాదులు రావడం జరిగిందన్నారు.

దళిత విద్యార్థిని చితకబాదిన టీచర్

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థి సంఘాలు పరామర్శించారు. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు పరామర్శించారు. కులం పేరుతో దూషించి తనకు ఇష్టం వచ్చినట్లు దాడి చేసిన బాలాజీపై కేసు నమోదు చేయాలని కోరారు. అఖిల భారత గిరిజన సంక్షేమం జిల్లా అధ్యక్షుడు పఠ్రె కోటయ్య నవదీప్‌ను పరామర్శించి బాలజీని విధుల నుంచి తప్పించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. నవదీప్‌కు న్యాయం జరగకుంటే బాపట్లలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అంబేద్కర్ యువజన సంఘ నాయకుడు గుదే రాజారావు మాట్లాడుతూ దళితులకు చెందిన భూములను లాక్కొని కాలేజీలు, కళ్యాణ మండపాలు కట్టుకుని దళిత విద్యార్థులను హీనంగా చూస్తు భయభ్రాంతులకు గురిచేస్తు సహించేది లేదన్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు. మరో వైపు బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరావు, మార్పు దీనరాజ్, మంచాల ఆనంద్, సలగల సురేష్ నవదీప్‌ను పరామర్శించారు.

రూరల్ సీఐ శ్రీహరి ఉచిత సలహాలు

ఉపాధ్యాయుడు బాలాజీ చేతిలో దెబ్బలు తిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి నవదీప్ అతని కుటుంబీకులకు రూరల్ సీఐ శ్రీహరి ఉచిత సలహాలు ఇస్తూ కళాశాల యాజమాన్యంతో మాట్లాడుకోవాలని చెప్పటంపై దళిత సంఘాలు, కుటుంబీకులు తీవ్రంగా మండిపడుతున్నాయి. నవదీప్ దగ్గరకు సీఐ శ్రీహరి వచ్చి నువ్వు మద్యం తాగుతావు అంటగా గంజాయి తాగుతావు అంటగా అమ్మాయిలను వేధిస్తున్నావు అంటగా అని దారుణంగా అడగటం ఎంటనీ ప్రశ్నిస్తున్నారు. బాధలో దెబ్బలతో ఉన్న వ్యక్తిని సీఐ శ్రీహరి ఇలా ప్రశ్నించవచ్చా అని మండిపడుతున్నారు. మా అబ్బాయి అటువంటి అలవాట్లు లేవు. ఏదైన ఉంటే తల్లిదండ్రులగా యాజమాన్యం మాకు చెప్పాలి కానీ ఇలా కొట్టడం ఏంటనీ ప్రశ్నిస్తున్నారు. కళాశాల యాజమాన్యంతో సీఐ మట్లాడుకుని మా దగ్గరకు వచ్చి ఇలా అడగటం ఏమిటనీ ప్రశ్నిస్తున్నారు. సీఐ శ్రీహరిపై జిల్లా ఎస్పీకి డీజీపీకి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సీఐ శ్రీహరికి ఫోన్ చేసిన అందుబాటులోకి రాలేదు.

- సమాజిక మాధ్యమాల్లో విషయం వైరల్‌గా మారి దళిత నేతలు హెచ్చరికలతో ఉపాధ్యాయుడు కొత్తమాసు బాలాజీని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ విచారణకు ఆదేశిస్తూ తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హాజరుకారాదని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేసింది. సమాజిక మాధ్యమాల్లో యాజమన్యాం విడుదల చేసిన ఈ ప్రకటనపై భిన్న వాదనలు వినవడుతున్నాయి.

విద్యార్థి శరీరం అంతా కొట్టిన గాయాలు కనపడుతుంటే తప్పుగా ప్రవర్తించాడు అంటూ ప్రకటన విడుదల చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కంటితుడుపు చర్యగా తాత్కాలికంగా సస్పెండ్ అంటూ ప్రకటన ఇవ్వటం ఏమిటనీ దళిత నాయకులు ప్రశ్నిస్తున్నారు. బాలాజీని అక్కడి ఉండి చూస్తున్న ఇరువురుపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని దళిత సంఘాలు హెచ్చరిస్తున్నాయి. శుక్రవారం పలువురు రాష్ట్ర దళిత నేతలు బాధిత విద్యార్థి నవదీప్‌ను పరామర్శించనున్నట్లు తెలిపారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

జయహో బీసీ సదస్సు సన్నాహక సమావేశంలో నేతలు

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేంతవరకు విశ్రమించేది లేదని బీసీలమంతా ఐక్యంగా పనిచేద్దామని పర్చూరు నియోజకవర్గ బీసీ నేతలు ప్రతినభూనారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జయహో బీసీ సదస్సుల నిర్వహణకు సన్నాహక సమావేశం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ జయహో బిసి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే జగన్ ప్రభుత్వం చూసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల పట్ల జగన్ కపట ప్రేమ చూపిస్తున్నారనే విషయాన్ని బీసీలంతా గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుంజి వెంకట్రావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కోడూరి శేష బ్రహ్మాచారి,రాష్ట్ర శాలివాహన సాధికార సంఘం సభ్యులు ఇందుర్తి ఏడుకొండలు,రాష్ట్ర గౌడ్ సాధికారత కమిటీ కార్యదర్శి కాటూరి ప్రసాద్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి గొల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పంద ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సైతం ఇందులో నమోదు చేయాలన్నారు. ఉద్యోగుల వివరాలు ఖచ్చితత్వంగా ఉండాలని ఆయన సూచించారు.ఎన్నికల విధుల నుంచి ఉద్యోగులకు ఎలాంటి మినహాయింపు లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. అత్యవసర సేవలు అందించే వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్థక, అగ్నిమాపక శాఖలకు మాత్రమే మినహాయింపులు ఉన్నాయన్నారు. మినహాయింపులు కోరుతూ 875 దరఖాస్తులు వచ్చాయన్నారు. వారి దరఖాస్తుల పరిశీలనకు జిల్లా రెవిన్యూ అధికారి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డీఈవో, డివిఎల్‌డివో లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. సదరు అధికారులు ధ్రువీకరించిన వారికి మాత్రమే మినహాయింపులు ఉంటాయని, లేకుంటే ఎన్నికల విధులు ఖచ్చితంగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా యంత్రాంగం సహకరించాలని ఆయన కోరారు.ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక పోలింగ్ కేంద్రంలో పూర్తిగా విభిన్న ప్రతిభావంతులనే నియమించాలని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఉన్నాయని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు కేటాయిస్తామన్నారు. జిల్లాలోని 25 మండలాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరి వివరాలను ఎన్ఐసి పోర్టల్‌లో నమోదు నమోదు చేసిన తదుపరి అధికారులు ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి మినహాయింపులు లేవన్నారు. ఎన్నికల విధులకు గైర్హాజరైతే అలాంటి ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం

- బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : జగనన్న ప్రభుత్వ పాలనలోనే పేదల యొక్క సంక్షేమము అందిపుచ్చుకొనుటకు సాధ్యపడుతుందని దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పడమట గంగవరం ఎన్నికల ప్రచారాలు భాగంగా బుధవారం రాత్రి మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా పై విధంగా అన్నారు. మొదటగా గ్రామంలో ప్రవేశించిన వెంటనే గ్రామస్తులు గజ పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి నిరుపేదలకు డైరెక్ట్‌గా సంక్షేమ పథకాలను వారి ముంగిటకి చేర్చి వారి అభ్యున్నతికి పాడు పడుతున్నారని అన్నారు. తమ కుటుంబం గత 20 సంవత్సరాల నుండి దర్శి నియోజకవర్గంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైనటువంటి కుటుంబమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో అఖండ మెజారిటీతో నన్ను గెలిపించి జగన్మోహ న్‌రెడ్డికి దర్శి నియోజకవర్గాన్ని బహుమతిగా ఇవ్వాలని అన్నారు. అలాగే దర్శి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ శివన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం దర్శి నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు. గ్రామాలలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుక వస్తే వాటిని పరిష్కారానికి మా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో స్కూల్ పిల్లలకు స్కాలర్‌షిప్పులు సర్టిఫికెట్ల అవసరమైతే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రస్తుతం అలా లేదని వాలంటీర్లతో వారి ఇంటి వద్దకు చేరుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకము కులమతాలకు పార్టీలకు అతీతంగా చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భూసేపల్లె అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం ప్రారంభించిన వైసీపీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని జడ్పీటీసీ సారే వెంకట నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో ప్రజలకు చేరిన సంక్షేమ ఫలాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు వెంగయ్య చౌదరి, సర్పంచ్ బొమ్మని రంగమ్మ, తాటిచెర్ల పంచాయతీలోని మూత్రాసుపల్లె గ్రామంలో తాటిచెర్ల పంచాయతీ నాయకులు బొమ్మని వెంకటేశ్వర్లు, భూమయ్య, బొనేని తిరుపతయ్య, యారవ బాలసు బ్బయ్య, స్వామిరంగారెడ్డి, మేకల పుల్లయ్య, చెన్నకేశాలు, కట్ల పుల్లయ్య, మూల శేసిరెడ్డి, మేకల బాలుడు, బొమ్మని రమణ, మూతరసుపల్లె గ్రామ వైసీపీ నాయకులు , తాటిచెర్ల గ్రామ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు,దివ్యాంగులకు దుప్పట్లు ,బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : విశ్రాంత వ్యవసాయ అధికారి స్వర్గీయ సూరసాని లక్ష్మీరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురు వారం ఆయన కుమారుడు, కోడ లు విజయ్‌కుమార్ రెడ్డి, శివ లక్ష్మిలు కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో గల వాసవి వృద్ధాశ్రమనకు 50 కేజీల బియ్యాన్ని, వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీ సాయికృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో 20 మంది దివ్యాంగులకు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. భవిత కేంద్రంలో 15 మంది చిన్నారులకు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్‌కె ఆర్ బదిర్ల పాఠశాలలో 35 మంది చిన్నారులకు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. దివ్యాంగులకు, వృద్ధులకు సహకారం అందించడం సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురసాని బ్రహ్మానందరెడ్డి, గోవిందరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలోని 31వ డివిజన్ నందు వడ్డెపాలెం కి చెందిన వైసీపీ నాయకులు తమ్మిశెట్టి వెంకటేష్, తమ్మిశెట్టి రాంబాబు, కుంచాల రమాదేవి, తమిశెట్టి బసవయ్య, కందిమల్ల కృష్ణ గార్లకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు., వారితో పాటు వారి కుటుంబ సభ్యులు , అనుచరులు 50 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో పావులూరి వెంకటేశ్వరెడ్డి, డివిజన్ అధ్యక్షులు వల్లెపు వెంకటేశ్వరావు, కుంచాల శ్రీను,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన మోటార్ సైకిలిస్ట్

- సంఘటన స్థలంలోనే మృతిచెందిన యువకుడు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం చలివేంద్రం వద్ద దర్శి నుండి వినుకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సును మోటార్ సైకిల్ పై వస్తున్న యువకుడు బలంగా ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో మృతి చెందాడు. అందించిన సమాచారం మేరకు దర్శి మండలం లంకోర్మల గ్రామానికి చెందిన చైతన్యగా గుర్తించారు. రక్తం మడుగులో పడి ఉన్న చైతన్యను 108 సిబ్బంది మృతి చెందినట్లు ధ్రువీకరించారు. విచారణలో ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఉన్నత పాఠశాలను సందర్శించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-పెదకాకాని : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ విద్యా విధానం అమలు తీరును, పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్ నిపుణుల పని తీరును పరిశీలించేందుకు గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం తనిఖీ చేసింది. ఈ బృందంతో పాటు ప్రభుత్వ విద్యాశాఖ అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, పెదకాకాని మండల విద్యాధికారులు బలి రామ్ నాయక్, శంకర్ రాజు ఉన్నారు. పాఠశాల సందర్శ నానంతరం కేంద్ర బృందం పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది.

మాదిగల ద్రోహి కనకరావు మాదిగ

- కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మందకృష్ణ మాదిగను విమర్శించడం కనకరావు మాదిగకు దిగజారుడుతనానికి నిదర్శనమని కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాదిగ అన్నారు. గురువారం మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్యాకేజీ కోసం వర్గీకరణ అంశం తెరపైకి తెచ్చినాడని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకరావు మాదిగ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మందకృష్ణ మాదిగ మాదిగ జాతికే కొరకు ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 14 అసెంబ్లీ సీట్లను కేటాయించిందని అదే వైయస్సార్ పార్టీ కేవలం తన 9 స్థానాల కేటాయించిందని మీరు మందకృష్ణ మాదిగ నిర్మించే అంతటోల్ల పదవుల కోసం బానిసలై మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవి తీసుకున్నంత మాత్రాన ఎస్సీ కార్పొరేషన్‌లో 27 పథకాలు తీసివేశారు ఏం చేశారు మాదిగ జాతికి నామమాత్రంగా కార్పొరేషన్ పదవి తీసుకొని ఏ ఒక్క పనిని మాదిగ జాతికి మీరు చేశారో చెప్పండి 1999 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలుపరిస్తే దాదాపు 22 వేల ఉద్యోగాలు వచ్చినాయి ఈరోజు చర్మకారులు డబ్బు కళాకారులు 3000 వేల రూపాయలు పింఛన్లు పెట్టి ఇచ్చిన ఘనత చంద్రబాబు దక్కుతుందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐదుగురుతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మూడు రోజులు వర్గాగా సుప్రీంకోర్టులో జడ్జిమెంట్ కొనసాగించినారంటే 30 ఏళ్లుగా శ్రమిస్తున్న మందకృష్ణ మాదిగ త్యాగ ఫలితమేయని మరొకసారి మందకృష్ణ మాదిగను విమర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోన వెంకటయ్య, మండల ఐటిటిపి గోనదేవ పల్లె పోగు యోహాను, జుట్టుక కొండయ్య, మన్నేపల్లి మనోహర్, సంబారు బద్రి, తాతపూడి ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- టీడీపీ నాయకులు ఆర్‌వి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉందని టీడీపీ నాయకులు రేనాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం ఆర్‌వి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌పురంలోని ఏని మెట్ట వీధి, పులిగడ్డ, సందుగడ్డలో తెదెపా కార్యకర్తలతో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తూ యువత భవిత మారాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతేనే సాధ్యమవుతుందని రేనాటి వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబుఇచ్చిన ఆరు హామీల పథకాల ఫ్లెకార్డులను మహిళలకు పంచుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వారు మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌వి మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన, టీడీపీ,బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి రాగానే సడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్ ఇంటింటికి కొళాయి, నిమ్జ్, వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీరు కనిగిరి ప్రాంతానికి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నేపల్లి వెంకటరత్నం, సంగిశెట్టి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము- దేవాంగపురి

బహిరంగ వేలం నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 05/2024 తేది : 20-03-2024

1. దేవాంగపురి గ్రామ పంచాయతీకి చెందిన 2024-25 అనగా తేది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు కూరగాయల మార్కెట్టు దినసరి రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు	తేది 23-03-2024 మధ్యాహ్నం 03.00 లకు	కూరగాయల మార్కెట్టు రూ.1,90,000/- సాల్వెన్సు బ్యాంకు గ్యారెంటీ లేక రూ.1,90,000/- నగదు మరియు ధరావత్తు రూ.50,000/-లు వేలం జరుగు సమయంలో అందజేయవలెను.
2. దేవాంగపురి గ్రామ పంచాయతీకి చెందిన 2024-25 అనగా తేది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు జంతు వధశాలలు దినసరి రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు	తేది 23-03-2024 మధ్యాహ్నం 03.00 లకు	జంతు వధశాలలు రూ.1,65,000/- సాల్వెన్సు బ్యాంకు గ్యారెంటీ లేక రూ.1,65,000/- నగదు మరియు ధరావత్తు రూ.40,000/-లు వేలం జరుగు సమయంలో అందజేయవలెను.

గ్రామ పంచాయతీ కార్యాలయము సందు జరుగు వేలం పాట వివరములు/ నిబంధనలు కార్యాలయము పని దినములలో పంచాయతీ కార్యదర్శి/ జూనియర్ సహాయకులు వారి నుండి అడిగి తెలుసుకొనవచ్చును.

గమనిక : బహిరంగ వేలము పాటలు వాయిదా వేయు అధికారములు పంచాయతీ కార్యదర్శి వారికి కలదు.

బి.మురళీబాపూజీ, కార్యదర్శి
గ్రామ పంచాయతీ, దేవాంగపురి

చలివేంద్రాన్ని ప్రారంభించిన బూచేపల్లి

విశాలాంధ్ర-కురిచేడు : మండల కేంద్రమైన కురిచేడు ప్రధాన సెంటర్లో ఒకటి అలాగే యూనియన్ బ్యాంకు సమీపంలో మినరల్ వాటర్ చలివేంద్రమును బుధవారం దర్శి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మరియు జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతము మాచి నెలలోనే ఎండలు ముదిరి దాహార్తిగా ఉందని వైయస్సార్ పార్టీ నాయకులకు ఇలాంటి ఆలోచన రావటము ఎంతో మంచిదని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన బొల్లెద్దు గోపీనాథ్

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గ కేంద్రం వేమూరుకు చెందిన పలువురు నాయకులు వేమూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వరుకూటి అశోక్ బాబు సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వేమూరుకు చెందిన బొల్లెద్దు గోపీనాథ్, వరహాపురానికి చెందిన గద్దె దేవదాస్,గుండాల సుధాకర్, నందూరి ఇంద్రలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ దాసరి ముత్తయ్య ఆధ్వ ర్యంలో వైసీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, జగనన్నపై అభిమానంతో పార్టీలో చేరుతున్నట్టు ప్రకటిం చారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసీపీ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీరితోపాటు పార్టీ నాయకులు బుస్సా బుజ్జి, గుమ్మడి వీరబాబు, గవాస్కర్, మంత్రయ, కంచర్ల శ్రీనివాసరావు, బాబు తదితరులు ఉన్నారు.

అంతఃరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

విశాలాంధ్ర-వీరులపాడు: ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండల తహశీల్దార్ రాజ కిషోర్ అంతః రాష్ట్ర సరిహద్దుల వద్ద గల చెక్ పోస్ట్‌లను గురువారం పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామం వద్ద గల అంతఃరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఈవోపీఆర్డి పి.ఏసుబాబు పోలీసు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి నిఘాని కఠినతరం చెయ్యాలని, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన పిమ్మటే రాష్ట్ర సరిహద్దులోకి అనుమతించాలి అధికారులను సూచనలు చేశారు.

మునయ్య అంతక్రియల్లో 'ముత్తుముల'

- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన టీడీపీ ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి
- రూ.2 లక్షల ఆర్థిక సాయం అందచేత
- బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు
- టీడీపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని గడికోట పంచాయతీ పరిధిలోని పరమేశ్వర్ నగర్‌లో ఈ నెల 18వ తేదీన స్థానిక వైసీపీ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హైదరాబాద్ వైద్యా శాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన విధితమే. మునయ్య మృతదేహాన్ని బుధవారం రాత్రి స్వగ్రామం పరమేశ్వర్ నగర్‌కు తీసుకొచ్చారు. గురు వారం ఉదయం టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి మునయ్య భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కన్నీటి పర్యంతం అయిన మృతుని కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మునెయ్యను హత్య చేసిన వైసీపీ నాయకులను, వారి వెనుక ఉండి నడిపించిన సూత్రదారులను కఠినంగా శిక్షించాలని, ప్రశాంతంగా ఉన్న గిద్దలూరు నియోజక వర్గంలో హత్యా రాజకీయాలకు తెరలేపిన వారిని నియోజకవర్గ ప్రజలు ఉపేక్షించరని, ఇలాంటి చర్యలకు పాల్పడింది ఎంతటి వారు అయిన పోలీసుశాఖా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దోషులను శిక్షించే వరకు తెలుగుదేశం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం మునయ్య సతీమణికి ముత్తుముల రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించి, అనంతరం మునయ్య అంతక్రియల్లో ముత్తుముల, జడ్పిటిసి బుడతా మధు సూదన్ యాదవ్ పాల్గొని పాడే మోసి కార్యక్రమం చివరి వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, తదితరులు పెద్ద సంఖ్యలో అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

విశాలాంధ్ర - కర్లపాలెం : రోజురోజుకు టీడీపీలో వలసలు పెరుగుతున్నాయి. అధికార పార్టీలో ఉన్న ద్వితీయశ్రేణి నాయకులపై ఉన్న అసమ్మతితో పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. కర్లపాలెం గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబెర్ కొండమూది పద్మావతి ఆధ్వర్యంలో 20మంది వైసిపీ నాయకులు,కార్యకర్తలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. పేర్లి వంశి,పేర్లి సునీల్, కొండమూది చంటి,కొండమూది నాగేశ్వరావు,కొండమూది బేబీ రావు, షేక్ షఫీ, సలగల రావు,బెజ్జం సునీత, బెజ్జం సుదర్శన చంద్, చిలకమ్మ, షేక్ కాలేషా, నాగ లక్ష్మి, యేసు బాబు, గాయత్రి, కొండముది మాధవి కొండముది అను, సుబ్బారెడ్డి, సలగల సూరజ్,మాణిక్య రావు పార్టీలో చేరారు.

– అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు కల్గిగిన పలువురు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దత్తు తెలిపారు. వీరిలో గాయత్రి, బెజ్జం సుదర్శన్ చంద్, మార్పు శోభన్, సలగల రావు,పేర్లి వంశి, సుబ్బారెడ్డి ఉన్నారు.

ఎన్నికల కోడ్ ఈ కార్యాలయానికి వర్తించదా?

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎన్నికల కోడ్ తమ కార్యాల యానికి వర్తించదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు త్రిపురాంతకం మండలంలోని యన్‌యస్ పి డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం సిబ్బంది. ఎన్నికల కోడ్ కూతవేసి 6 రోజుకు గడుస్తున్న నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం గమనార్హం. కోడ్ అములు అయ్యి నిమిషం నుండి అన్ని శాఖల అధికారులు, కార్యాల యాల సిబ్బంది ఎన్నికల కోడ్ అమలుచేస్తున్నాయి. అయితే ఈ కార్యాలయం సిబ్బంది 2023 సంవత్సరం ఆగస్ట్ జరిగిన రాష్ట్ర మహా సబలకు సంబంధించిన గోడ పత్రాన్ని ఇప్పటికీ చెక్కు చేదరనియ్యకుండా దాచుకున్నారు. ఈ గోడ పత్రంపై ముఖ్య మంత్రి వైసిపి అధినాయకుడు జగన్ బొమ్మ వుండటం గమనార్హం. ఎన్ని కల కొడులో అన్ని రాజకీయ నాయకుల, పార్టీల చిహ్నాలు తొలగించడం చూశాం. అయితే వీరు ఈ గొడపత్రాన్ని పదిలంగా దాచుకోవడానికి కారణం జగన్ పై వున్న ప్రేమా లేకా ఎన్నికల కొడు వర్తించదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

కరణంను కలిసిన రెడ్డి సంఘం సభ్యులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గ జాగృతి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిని వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కల పోలి రెడ్డి,రొండా భరత్ రెడ్డి,దోకి బ్రహ్మానంద రెడ్డి, అప్పల శ్రీనివాసరెడ్డి, పాకనాటి సుధాకర్ రెడ్డి, వాలి ఆదినారాయణ రెడ్డి, ఆట్ల చంద్ర శేఖరరెడ్డి, కంచె సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి,అక్కల నాగేశ్వరెడ్డి, వెంకటే శ్వరరెడ్డి, స్వామి రెడ్డి, రాజశేఖరరెడ్డి, రామశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రామకృష్ణరెడ్డి, పల్లెర్ల వేంక టేశ్వర రెడ్డి, దొతిపోయిన వేంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బియ్యం అందజేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుడు చేబ్రోలు బాబాజీరావు ఆర్థిక సహకారంతో స్థానిక పాపరాజుతోటలోని రామస్తంభంలో పేదలకు అన్నదానం చేయడం కోసం ఒక బస్తా బియ్యం,నిత్యావసర సరుకులను మైదానంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజ నేయులు, పూర్ణచంద్రరావు, తులాబందు సురేష్, మేడూరి శేషసాయి, చింతా రమేష్, శివాంజనేయ ప్రసాద్, కుమార స్వామి, రామదాసు, రమేష్ వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

తుపాను నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : మిచౌంగ్ తుఫాన్ పంట నష్ట పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. గురువారం రైతులతో కలసి కృష్ణాజిల్లా మచిలీపట్నంలో డిఎం, సివిల్ సప్లైకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం దినదిన గండం గా మారుతున్న సమయంలో పంట విత్తన రోజు నుండి చేతికి వచ్చేవరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కో వాల్సి వస్తుందని, ఎరువులు పురుగుమందులు, డీజిల్, పెట్రోల్ ధరలు, ట్రాక్టర్ కిరాయలు, కోత కోత యంత్రా ల కిరాయిలు, ఖర్చులు పెరుగుతున్నాయని, రెండు రెట్లు ఖర్చు పెరిగిందని, అన్ని కష్టాలకు ఎదురీది వ్యవసాయం చేస్తే పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను రావడంతో పనల మీద ఉన్నవి, నిలువు మీద ఉన్నవి కూడా నీటిలో నాని రైతు విపరీతంగా నష్టం వచ్చిందన్నారు.

అమరావతి సాహితీ ఉగాది పురస్కారానికి చందలూరి ఎంపిక

విశాలాంధ్ర-అద్దంకి : శ్రీక్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భముగా అమరావతి సాహితీ మిత్రుల సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఉగాది వేడుకల్లో భాగంగా ఉగాది పురస్కారానికి పట్టణానికి చెందిన ప్రముఖ వచన కవి అద్దంకి సాహితీ స్రవంతి అధ్యక్షులు చందలూరి నారాయణరావును ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షులు డా.రావి రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కార గ్రహీత చందలూరి నారాయణరావు అద్దంకి మండలంలోని ధర్మవరం జడ్పి పాఠశాలలో ఆంగ్లోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.గతంలో వీరు వ్రాసిన మనం కాసేపు మాట్లాడుకుందాం, మనిషి గుర్తుల్ని బతికించుకుందాం అనే కవితలతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు.ఇప్పటి వరకు చందలూరి వ్రాసిన 975 కవితలు పలు పత్రికల్లో అచ్చుకావడం విశేషం. సాహితీ స్రవంతి సభ్యులు అన్నమనేని వెంకట్రావు.గాడేపల్లి దివాక రదత్తు, డివియం,సత్యన్నారాయణ,ఇలపావులూరి శేషతల్ప సాయి తదితరులు చందలూరికి అభినందనలు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ డౌన్ సిండ్రోన్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి : అంతర్జాతీయ డౌన్ సిండ్రోన్ దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో సుధాకర్ మాట్లాడుతూ క్రోమోజోముల అ సాధారణత వలన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు జన్మిస్తారని, వీరిని ప్రోత్సహిస్తే అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సత్తంబడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఐఈఆర్టి ఉపాధ్యాయులు కొంగల శ్రీను, పాలపర్తి యోనా, సిఆర్పి రామకృష్ణ, ఆయా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

30న 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: ఈస్టర్ (పాస్కా) పర్వదినం పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో అన్ని క్రైస్తవ సంఘాలు ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ హెడ్స్ ఆధ్వర్యంలో వేలాదిమంది క్రైస్తవులు 30వ తేదీన "రన్ ఫర్ జీసస్" (యేసు కోసం పరుగు) భారీ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ తెలిపారు. గురువారం సిద్ధార్థ పాలిక్లినిక్ రోడ్డులోని గాయత్రినగర్ మరనాత టెంపుల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రపంచ శాంతి కోసం ప్రతి సంవత్సరం ఈ "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాలలో కూడా ఈ "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమాన్ని క్రైస్తవులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ "రన్ ఫర్ జీసెస్" ర్యాలీని 30వ తేదీ ఉదయం 5.30 గంటలకు బెంజిసర్కిల్ సమీపంలోని పటమట సెయింట్ పాల్స్ కథెడ్రల్ (చర్చి) ప్రాంగణంలో విజయవాడ కతోలిక పీఠం బిషప్ మోస్ట్. రెవ.బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) బిషప్ మోస్ట్. రెవ.బిషప్ జార్జ్ కొర్నెలియస్ తదితర ప్రముఖులు జండా ఊపి లాంఛనంగా ర్యాలీని ప్రారంభిస్తారని తెలిపారు. మరనాత టెంపుల్ రెవ. అల్లూరి విశ్వప్రసాద్ మాట్లాడుతూ పాల్స్ కథెడ్రల్ నుండి 5.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

రాబోయే ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెదేపా శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం ముప్పవరంలోని తెలుగుదేశం కార్యాలయంలో కొరిశపాడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించాలంటే బాబు పాలన మళ్ళీ రావాలన్నారు. ఈక్రమంలోనే భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు.ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని,వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఏరకంగా సర్వనాశనం చేశారో, ఉచిత పథకాల పేరుతో 10 ఇస్తూ ప్రజల దగ్గర 100 రూపాయలు ఏవిధంగా లాక్కుంటున్నారో అన్న విషయాలను వివరంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా రైతాంగం తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలన్నా,మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నా అన్ని రకాల వృత్తుల వారికి న్యాయం జరగాలన్నా చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపి,జనసేన,బిజెపి కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించాలని తెదేపా శ్రేణులకు ఎమ్మెల్యే రవికుమార్ దిశానిర్దేశం చేశారు.

25 నుంచి బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ 'మా అన్నయ్య'

విశాలాంధ్ర - ఒంగోలు: అనూహ్యమైన కథతో రానున్న' మా అన్నయ్య' మార్చి 25న ప్రారంభం, సోమవారం నుంచి శనివారంవరకు ప్రతిరోజు సాయంత్రం 6:30గంటలకు, మీజి తెలుగులో ప్రసారం కానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా అన్నయ్య సీరియల్ కథగంగాధర్ జీవితం చుట్టూ తిరుగు తుందన్నారు. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించ నున్నారని, రాధమ్మ కూతురులో అరవింద్ పాత్రను పోషించడం ద్వారా విజయవంతంగా తన స్టార్ పవర్ ని స్థాపించుకున్నారన్నారు. ఈ షో గ్రాండ్ లాంచ్, దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్- అనురాధ గూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక విలక్షణమైన కథను తీసుకు రావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభా వంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది, అంతేకాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడ బోతున్నమా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందన నన్నారు. ప్రధానపాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జీ తెలుగులో నేను నటిస్తున్న రెండోసీరియల్ ఇది మా అన్నయ్య కథ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థమైత్రీ మూవీమేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్ లో నటించడం చాలా ఆనందంగా ఉందనీ, భావోద్వేగాలతో కూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు. మా అన్నయ్య ఈ సీరియల్ ప్రారంభం మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే సీరియల్స్ కార్య క్రమాలతో విజయవంతంగా కొన సాగుతున్న జీతెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందనన్నారు.

భగత్ సింగ్ భావజాలం నేటి యువతరానికి ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల : రానున్న 2024 ఎన్నికల ముఖ చిత్రంలో ప్రజాస్వామ్యం సెక్యులరిజం,సోషలిస్టు భావన ప్రజల్లో పెరగాలని అభ్యుదయ భావాల వేదిక,ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు.చీరాలలోని బందారు కాలనీలో భగత్ సింగ్ సంస్మరణ వారోత్సవాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భగత్‌సింగ్ అభ్యుదయ భావజాలం నేటి సమాజానికి మార్గదర్శకమన్నారు. మతమౌఢ్యం పట్ల వ్యతిరేకత లౌకిక తత్వం సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రజాస్వామ్య దృక్పథం సమసమాజ భావన నేటి యువత కలిగి ఉండాలన్నారు. ఆనాటి భగత్ సింగ్ విప్లవ కాలంలో మహాత్మా గాంధీజీ, నెహ్రూ,సుభాష్ చంద్రబోస్,తిలక్ వంటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు వృధాపోరాదన్నారు.ఈ కార్యక్రమంలో పడవల హరి,పి నాగ మనోహర లోహియా, రామనాథం, శ్రీనివాసరావు, చిన్నం సుబ్బా రావు, బుదాటి సుబ్బారావు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామీణ మహిళలకు కుటుంబ ఆర్థిక సుస్థిరత, నైపుణ్యంతో కూడిన ఉపాధి కల్పన ద్వారా సాధ్యమని ఎస్టూ నీడ్ ఫౌండేషన్ కార్యనిర్వాహకురాలు రమ్య పావని తెలిపారు. ఫౌండేషన్ సేవలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం దినసరి ఆదాయంపై జీవనం సాగించే పులి మరియమ్మకి చేనేత వృత్తి ఆధారిత కుటుంబం ఐనవోలు సత్యవతికి ఉచిత కుట్టు మిషన్లు ఎస్ టు నీడ్ ఫౌండేషన్ కార్యనిర్వాహకురాలు రమ్య పావని తోట అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకలి వేసేవారికి భోజనం అందించడం,ఉపాధి కోసం ఎదురు చూసేవారికి నైపుణ్యాన్ని, వనరులను అందించడం ఉపాధి మార్గాలను ఏర్పరచడం సంస్థ యొక్క ముఖ్య ఉదేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణలో 25 సంవత్సరాలు అపార అనుభవం ఉన్న శిక్షకురాలు కుండేటి శివ కుమారి, మద్దిబోయిన స్వప్న పాల్గొన్నారు.

'మన గ్రామానికి మన సత్యన్న'

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. 2024 ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో భవిష్యత్ కార్యాచరణ గురించి గ్రామస్థాయి కార్యకర్తలతో సమావేశానికి మన గ్రామానికి మన సత్యన్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. మండలంలోని వాసేపల్లిపాడు, వల్లూరు, శివపురం, కారుమంచి, సూరారెడ్డిపాలెం, మల్లవరపాడు, కందులూరు, మర్లపాడు, ఎం నిడమనూరు, పొందూరు, కొనిజేడు తదితర గ్రామాలలో మన గ్రామానికి మన సత్యన్నా కార్యక్రమం ద్వారా తెలుగుదేశం కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో దామచర్ల సత్య పాల్గొన్నారు. కారుమంచి గ్రామంలో కొన్ని కుటుంబాల ను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, పార్టీలో చేరుతున్న వారికి దామచర్ల సత్య పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కందులూరు గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించగా వారి కుటుంబాలను దామచర్ల సత్య పరామర్శించారు. పయనం రిమోరిన్, దార్ల సుశాంత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక్కో కుటుంబానికి 50వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామన్ విజయకుమార్, ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, మేడికొండ రవీంద్ర, దామచర్ల బసవయ్య, దామచర్ల వెంకటరావు, గొలిమి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మేరుగ నాగార్జున పలు గ్రామాల్లో పర్యటన

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున చీమకుర్తి మండలం గుడిపూడివారిపాలెం మర్రిపాలెం మువ్వారిపాలెం ఏలూరువారిపాలెం తదితర గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి మేరుగు నాగార్జున తన ప్రచార కార్యక్రమాన్ని చేశారు. మువ్వారిపాలెం సర్పంచ్ బొడ్డు పార్వతి, బొడ్డు కోటేశ్వరరావు, కుంచాల రాంబాబు, గుడుపూరువారి పాలెం మర్రిపాలెం గుడుపూరు వారి పాలెం, మర్రిపాలెం, ఎంపీటీసీ తన్నీరు శ్రీను పులి శ్రీను,సచివాలయ కన్వీనర్ వడ్డేపల్లి పాప, ఏలూరు వారి పాలెం సర్పంచ్ ఏలూరి లక్ష్మీ సురేష్ లు మెరుగు నాగార్జునను ఘనంగా సత్కరించారు.మెరుగు నాగార్జున మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జగన్‌కు బ్రహ్మరథం పడుతున్నారని లబ్ది మందిని ప్రతి ఒక్కరూ జగన్కు ఓటు వేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దాసరి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు ఏలూరు సుబ్బారావు,చీమకుర్తి సొసైటీ అధ్యక్షులు ఓబులరెడ్డి, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీఎస్పీ ఆర్ రామరాజు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజలందరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కనిగిరి డివిజన్ డీఎస్పీ ఆర్ రామరాజు పిలుపునిచ్చారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. పామూరు బస్టాండ్ సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనిగిరి డీఎస్పీ రామరాజు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్ర బలగాలు కనిగిరి రావడం జరిగిందని వారు పటిష్టమైన బందోబస్తును ఎన్నికలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ దాసరి వెంకటేశ్వరరావు, ఎస్సైలు తిరుపీధి త్యాగరాజు, శివ నాగరాజు, సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కనిగిరి : జననీ చారిటబుల్ ట్రస్టు సహకారంతో కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూ. 20 వేల ఆర్థిక సాయం అందచేశారు. గురువారం నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా అమరావతి మైదానంలోని అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం కార్యక్రమం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఒకరోజు అన్నదాన కార్యక్రమానికి రూ. 38 లక్షలు అలాగే కనిగిరిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేసేందుకు 20వేల రూపాయలు విరాళం అందజేయగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. చిలకపాటి లక్ష్మయ్య, నజీముద్దీన్ మల్లి పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : అక్రమంగా మట్టి తరలిస్తున్న 5 ట్రాక్టర్లు, ఒక జెసిబిని ఇరిగేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని సీజ్ చేశారు. మండలంలోని సోమేపల్లి పల్లి గ్రామంలోని చెరువు నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. అయితే మట్టి తరలిస్తున్నారని గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ప్రకారం వై పాలెం ఇరిగేషన్ అధికారీ లక్ష్మి నారాయణ దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 5 ట్రాక్టర్లు,ఒక జేవిబి అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు స్వాధీన పరిచారు.వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్తున్నారు.ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే తమకు తెలియ జేయలని అధికారులు కోరారు.

→ పీసీపల్లి మండలంలో ←

రసవత్తరంగా రాజకీయాలు

- ◈రోజుకో పార్టీ మారుతున్న నేతలు
- ◈వలసల జోరు పెంచిన టీడీపీ
- ◈అభివృద్ధిపై అధికారపక్షం... హామీలపై ప్రతిపక్షం ప్రచారాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పొలిటికల్ పార్టీలు స్పీడ్ పెంచాయి గెలిపే ప్రధాన లక్ష్యంగా ప్రధాన పార్టీల నాయకులు ఇప్పటికే వ్యూహాలు రెడీ చేసుకుంటున్నారు. అధికార పార్టీ వైఫల్యాలని ఎత్తుతూ తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్నారు సంక్షేమ పథకాలను నమ్ముకుని మరోసారి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్సీపీ లీడర్లు ప్రజల్లోకి వెళుతున్నారు కాగా క్షేత్రస్థాయిలో మారుతున్న సమీకరణాలతో ప్రజల నాడి పట్టుకోవడం రాజకీయ పార్టీలకు కష్టంగా మారినట్లు తెలుస్తోంది.

రోజుకో పార్టీ మారుతున్న నేతలు :

పార్టీ మారడమంటే నేతలు ఒకప్పుడు చాలా తప్పుగా భావించే వారు తమకు నచ్చిన సిద్ధాంతాలున్న పార్టీల్లో చేరి జీవితాంతం ఆ పార్టీకే అంకితమై ఉండేవారు. జనం కూడా పార్టీ మారే అభ్యర్థులను నమ్మేవారు కాదు అదంతా గతం. ఇప్పుడు సిద్ధాంతాలు ముఖ్యం కాదు. టికెటే ముఖ్యం తాము అనుకున్నవారికి పార్టీ టికెట్ ఇచ్చిందా సరేసరి. లేదా పార్టీ మారడమే. ఇలా పార్టీలు మారటం నాయకులకు సర్వసాధారణమై పోయింది. నిన్న ఓ పార్టీ... ఇవాళ మరో పార్టీ.. రేపు ఇంకో పార్టీ మండలంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న రాజకీయ చిత్రాలను చూసే వాళ్లకు వింతగా అనిపిస్తున్నాయి. పార్టీలు శాశ్వతం కాదు తమ అభ్యర్థికి టికెట్ దక్కిందా లేదా అనే రీతిలో పార్టీ నేతల వ్యవహార శైలి మారిపోయింది జంపింగ్ జిలానీలు ఏ రోజు ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో ఎవరికీ అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయి. మారుతున్న రాజకీయ సమీకరణాలకు తోడు జంపింగ్ జిలానీలతో రోజురోజుకు మండలంలో రాజకీయాలు కొత్త మలుపులు తిరుగుతున్నాయి.

అభివృద్ధిపై అధికార పక్షం.. హామీలపై ప్రతిపక్షం ప్రచారం :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆ పార్టీకి చెందిన మండల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పథకాలను పల్లెలు, పట్టణాల్లో జరిగే కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఐదేళ్లలో నియోజకవర్గాలు మండలాలు అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చెందాయని అధికార పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తుండగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు వైయస్సార్సీపి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన పలు హామీలను నెరవేర్చలేదని, అభివృద్ధి పనులు జరగలేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాలతో గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేస్తున్నారు మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికి ఏటా 15వేలు ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా 1500, అన్నదాతలకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు సిలెండర్లను ఉచితంగా అందించడం జరుగుతుందని గ్రామప్రజలకు ష్యూరిటీ బాండ్లను అందజేస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసల పరంపర

వైసీపీని వీడి ఆ పార్టీ శ్రేణులు టీడీపీలోనికి వరసకడుతున్నారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పీసీపల్లి మండలంలో వరసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. రెండు మూడు రోజుల నుంచి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆపార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే టీడీపీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా తాను స్థానికుడినని నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెబుతూ తాను శాసనసభ్యునిగా ఉన్న కాలంలో నియోజకవర్గానికి కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన విషయాలను గుర్తుచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా రాబోయే ఎన్నికల్లో పోటీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఓటర్లను కోరుతూ ముమ్మరం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలోకి క్యూలు కట్టిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ ఇచ్చిన కౌన్సిలర్లు, ఎంపీటీసీ,ఆయా మండలాల వైసిపి నాయకులు గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక రెడ్డి సమక్షంలో గురువారం సాయంత్రం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వైసీపీకి గుడ్ బై చెపుతూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు నగర పంచాయతీ వైసీపీ కౌన్సిలర్లు లోక్కు రమేష్,గడ్డం భాస్కర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ దమ్మాల జనార్దన్,వెల్లుపల్లె ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్ లు అనుచరులతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.అదేవిధంగా బేస్తవారిపేట మండలంలోని వంగపాడు గ్రామానికి చెందిన 30 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం లో చేరారు.అదే మండలంలోని బసినెపల్లి పంచాయతీ పరిధిలో గల చెరుకుపల్లి గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు తెలుగు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి అందరికీ ముత్తుముల పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరే విధంగా చేస్తానని ఆయన పార్టీలో చేరిన వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం మాచవరం గ్రామం తుంగ భద్ర డ్రెయిన్ కట్టపై గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొన్నూరు రూ రల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై బండ్ల భార్గవ్ ఆధ్వర్యంలో కోడి పందాలు స్థావరాలపై దాడులు చేశారు. 14 మందితో పాటు రూ.33 వేలు నగదు, 6 కోడిపుంజు లతో పాటు 16 కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని ఎస్సై భార్గవ్ మీడియాకు తెలిపారు

వైసీపీలో చేరిన యువత

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గంలో బడుగులు బలపడాలంటే సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కోన రఘుపతితోనే సాధ్యమని కర్లపాలెం వైసీపీ మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు తెలిపారు. కర్లపాలెం నుంచి ఇటీవల వైసీపీలోకి పలువురు చేరుతున్నారు. అన్ని వర్గాల మద్దతు వైసీపీ అభ్యర్థి కోన రఘుపతికే ఉందని ఆయన తెలిపారు. కర్లపాలెం పంచాయతీలో విశేషంగా వైసీపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. తాజాగా కర్లపాలెం పంచాయతీ నుంచి 20 మంది యువకులు స్వచ్ఛందంగా గురువారం సాయంత్రం కోన రఘుపతి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకుని వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు బాగుప డాలంటే మరలా వైసీపీని అధికారం చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల మేలు కోరే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు అవసరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జయభరత్ రెడ్డి, తాజ్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకోవాలి

– నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలిలో వ్యాపారస్తులు పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రశాంతమైన వాతావరణ ంలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగించుకో వాలని అందుకు తమ సహకారం ఉంటుందని జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం గంగానమ్మపేటలో ది తెనాలి వెండి, బంగారం నగల వర్తకుల సంఘం భవనంలో ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెదరావూరు, మంగళగారి 4 రోడ్ల నిర్మాణం టౌన్‌లో రింగ్ రోడ్డు పూర్తి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో బొంబాయిలోని కుర్లా మోడల్‌లో ఫుట్‌బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాద నలతో తెనాలి ప్రజలకు 50,60 ఏళ్ళ భవిష్యత్తు దృష్టితో అభివృద్ధి ఆలోచనలతో ప్రణాళిక రూపొందిస్తు న్నామన్నారు. ఈ గంట గడిస్తే చాలన్న రీతిలో 4లైన్ల రోడ్లపై విగ్రహాలను పెట్టి అవరోధాలను సృష్టిస్తున్నారని, ఏది అభివృద్ధి-ఏది అవరోధమో ప్రజలు గ్రహించాలని అన్నారు. అభివృద్ధి పేరుతో విధించిన పన్నుపై నియంత్రణ ఉంటుందని, తాము వచ్చిన వెంటనే చెత్తపన్నుం దదని, వ్యాపారస్తుల సమస్యలపై తన దృష్టికి వస్తే తాను సత్వరమే స్పందిస్తానని చెప్పారు. సమావేశంలో జౌన సంఘ నాయకులు, వ్యాపా రస్తులు, తాడి బోయిన బ్రహ్మయ్య, కొత్తమాసు ఆంజనేయులు, వెల్లంపల్లి సత్యనారాయణ, కోగంటి శంకరరా వు ప్రభృతులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన బీసీ కుటుంబాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని మోడంపల్లె గ్రామంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ సోదరులు, రజక సోదరులు,రెడ్డి సోదరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన మోరస సుబ్బారావు, దేమా రామయ్య, దేమా నాగేశ్వరరావు, మోరస గురువయ్య, బాలగురువయ్య, లక్ష్మయ్య, గుంత రంగస్వామి, చిన్న రంగస్వామి, రాయల శేషయ్య, పొట్టిపల్లె అశోక్, అర్జున్, నర్రా వెంకటేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, మోరస నడిపి బాలగురువయ్య, గురువయ్య (ఆర్మీ) గుంతా పుల్లయ్య, నాగయ్య, దేమా ప్రసాద్, రామకృష్ణ, రామలక్ష్మయ్య, గుంతా గోపి, చిన్న రామయ్య, మోరస ప్రసాద్, మరియు స్థానిక టిడిపి నాయకులు శాగం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాంజనేయులుపై దాడి అమానుషం

విశాలాంధ్ర-గుంటూరు : ఒక ఐఏఎస్ అధికారి, విద్యావంతుడు బూర్ల రామాంజనేయులు గెలుపు ఖాయ మైందని తెలుసుకున్న కిరణ్ కుమార్ తప్పుడుదారులు ఎంచుకున్నారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదూరి అఖిల్ అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాల యంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్తి పాడు టీడీపీ శాసనసభ అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై వైసీపీ రౌడీ మూ కలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ శాసన సభ అభ్యర్థి కిరణ్ కుమార్ వలంటీర్లను తమ కార్యాలయానికి పిలిపిం చుకొని ఎన్నికల నియమావళిని కాలరాసి వలంటీర్లకు ప్రచార బాధ్యతలు అప్పగిస్తూ వారికి బహుమానాలు ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయాడన్నారు. కార్యక్రమంలో బొల్లెద్దుల సుశీలరావు, గుడిమెట్ల దయారత్నం, యనమల ప్రకాష్ పాల్గొన్నారు.

అనుమానాస్పద లావాదేవీల
ఖాతాల వివరాలు అందించాలి

– కలెక్టర్ వేణుగోపాల రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో భాగంగా అనుమానాస్పద, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల ఖాతాల వివరాలు ఎప్పటికప్పుడు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అనుమతి ఉంటుంద న్నారు. అయితే అంతకు మించి జరిగే వ్యయంపై పటిష్ట మైన నిఘా ఉంటుం దని, ఈ విషయంలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాజకీయ పార్టీలు, వారి అభ్యర్థుల బ్యాంకు ఖాతాల నుండి జరిగే లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు ఐ.టి. శాఖతో పాటు జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాలన్నారు. అసాధారణంగా, అనుమా నస్పద బ్యాంకు ఖాతాల నుంచి రూ. లక్ష నగదుకు మించి ఉపసంహరణలు, డిపాజిట్లు లావా దేవీలు జరిగితే వివరాలను అందించాల న్నారు. ఒకే బ్యాంకు ఖాతా నుంచి ఒక నియోజకవర్గం లేదా జిల్లాలోని వేర్వేరు బ్యాంకు ఖాతాలకు ఆర్టీజీఎస్ ద్వారా నగదు జమలు అవుతుంటే వివరాలు అందించాల న్నారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తదుపరి అభ్యర్థులు, వారి సంబంధీకులు లేదా రాజకీయ పార్టీల బ్యాంకు అకౌంట్ల నుంచి లక్ష రూపాయలకు మించి జరిపే లావాదేవీల వివరాలను కూడా అందజేయాల్సి ఉంటుంద న్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ ఎస్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలి

– 'ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలంటే మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకే వేయాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 3వ డివిజన్ ప్రగతి నగర్‌లో ఇంటి-ఇంటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ది పొందిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూరి ఫాతిమా మాట్లా డుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డిని, గుంటూరు తూర్పు నియోజక వర్గంలో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఇతర పార్టీలు కూటమిగా వచ్చినా జగన్‌రెడ్డిని టచ్ కూడా చేయలేరని ఆమె ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోలవరపు జ్యోతి, వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు అల్లం గోపి, మాదాసు మాధవ, స్వర్ణ, సాదం సురేష్, మాధవ చిన్న, ఆనంద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అడ్డరోడ్డులో నగదు పట్టివేత

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక అడ్డరోడ్ సెంటర్‌లోని చెక్‌పోస్ట్ వద్ద గురు వారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బడేపురం గ్రామానికి చెందిన మొగిలి అశోక్ వద్ద ఉన్న రూ.78,260లు పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. గుంటూరులో పెయింట్లు కొనుగోలు చేసేందుకు తన వ్యక్తిగత నగదును తీసుకువెళుతున్నట్లు అశోక్ బదులిచ్చారు.

షేక్ హసునుద్దీన్‌ను కలిసిన అంబటి

విశాలాంధ్ర-పొన్నూరు : ఎలాంటి వారినైనా తన కళా నైపుణ్యంతో మాయ చేసి మరింత అందంగా చేసే సనాతన ఫ్యాషన్ డిజైనర్లు టైలర్లు అని నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ తెలి పారు. గురువారం మెన్స్ టచ్ టైలర్ మాస్టర్ షేక్ హసునుద్దీన్ డిజైనర్‌ను ఆయన మర్యాదపూర్వ కంగా కలిశారు.

నసీర్‌కు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరం లోని ముస్లిం దూదేకుల సంపూర్ణ మద్దతు టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌కేనని ముస్లిం దూదేకుల కులస్తులు, నూర్ బాషా సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్, టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి కేఎం హుస్సేన్ అన్నారు. ఈ మేరకు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌ను వారు ఆయన పార్టీ కార్యాలయంలో గురువారం కలిశారు. నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో దూదేకులకు అందిన సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జగన్ రెడ్డి బీసీలను ఏ విధంగా మోసం చేశాడో వివరించాలని, ముఖ్యంగా బీసీల కోసం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్‌ను, బీసీల ప్రత్యేక చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగూర్, ఆదాం షఫీ, ఖాసీం వలి, సలాం, నబి, మీరా వలి పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

– ఉన్నత విద్యా మండల చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని మెకానికల్ విభాగం వారు యాంత్రిక 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండల చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో రాణించాలని ఆకాంక్షించే విద్యార్థులు ఆ దిశగా పరిశోధనలు చేయాలన్నారు.అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల యొక్క డిమాండ్లపై ఇంజనీర్లు ప్రధాన విభాగాలలో బలమైన పునాదిని కలిగి ఉండవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఉత్పాదక రంగంలో మారుతున్న డైనమిక్‌కు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచు కోవాలన్నారు. అనంతరం పునరుత్పాదక ఇంధన వ్యవస్థల నుండి అధునాతన ఉత్పాదక సాంకేతి క పరిజ్ఞానాల వరకు విభిన్నమైన ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్‌బీ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్, విశిష్ట అతిథులు టి చంద్రశేఖర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్ళల్లో లక్ష్యాన్ని చేరుకోవాలి

-అదనపు కమిషనర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మరియు రెవిన్యూ అధికారులకు కేటాయించిన టార్గెట్ 33 కోట్లు ఈ నెల 28 నాటికే పూర్తి చేయాలని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె.రాజ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు రెవిన్యూ వసూళ్ళ వేగవంతంపై గురువారం ఉదయం కమీషనర్ ఛాం బర్ నందు డిప్యూటీ కమీషనర్లతో కలిసి రెవిన్యూ అధికారులు, రెవిన్యూ ఇన్స్పె క్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుతగా 21వ తేది వరకు రెవి న్యూ ఇన్స్పెక్టర్ల వారీగా వసూళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశ ంలో డిప్యూటీ కమీషనర్లు చెరువు శ్రీనివాస్, వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

వైసీపీ ట్రాప్‌లో పడకండి : నాగబాబు

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ నాయకులు తాము ఓడిపోతున్నామనే నిర్ధారణకు వచ్చేశారు.. అందుకే రకరకాల కుయుక్తులతో జన సైనికులను, వీర మహిళలను, జనసేన శ్రేణులను గందరగోళపరిచే కుట్రలు చేస్తున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు స్పష్టం చేశారు. జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు ఎవరూ వైసీపీ ట్రాప్‌లో పడవద్దని సూచించారు. జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని చెప్పారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో నాగబాబు మాట్లా డారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించుకునేందుకు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్, డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, ఏపీ రత్నం, కిరణ్ రాయల్, జె.రాజా రెడ్డి, పంచకర్ల సందీప్, కీర్తన, సుభాషిణి, వనజ, శ్యామల, రాజేష్ యాదవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

కుమార్ మోటార్ పరిశ్రమను పరిశీలించిన పెమ్మసాని

విశాలాంధ్ర-తెనాలి: నాయకుడిని బట్టి ప్రజలు, పరిశ్రమలను బట్టి కార్మికుల జీవి తాలు ఆధారపడి ఉంటాయని, ఒక కార్మి కుడి కష్టం ఒక వ్యవస్థను నిలబెడుతుందని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలిలోని కుమార్ పంప్స్ అండ్ మోటార్స్ పరిశ్రమను ఆయన గురువారం పరిశీలించారు. అక్కడి కార్మికులతో మమేకమై కాసేపు మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికే ఆ కష్టం విలువ తెలుస్తుందని, కార్మికులు గాని కార్య కర్తలు బాగున్నప్పుడే వ్యవస్థలు సజావుగా నడుస్తాయన్నారు. ఎన్నో పరిశ్రమలు ప్రోత్సాహకాలు లేక కుదేలవుతున్నాయన్నారు.

నిజాయితీపరుడు కామ్రేడ్ నల్లూరి రామస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు: పెదకొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీగా నిజాయితీగా పాలన అందించిన కామ్రేడ్ నల్లూరి రామస్వామి 14వ వర్ధంతి సందర్భంగా పెద్దకొత్తపల్లిలో రామస్వామి విగ్రహం వద్ద సీపీఐ జెండాను పార్టీ సీనియర్ సభ్యులు నలజర్ల సుబ్బారావు ఆవిష్కరించారు. రామస్వామి విగ్రహానికి వారి సతీమణి నల్లూరి అన్నపూర్ణ, జిల్లా సీపీఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు సీపీఐ అభిమాని నల్లూరి సంజీవ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ కామ్రేడ్ రామస్వామి గ్రామసర్పంచ్‌గా నీతి వంతమైన పాలన జేసి వ్యతిరేకమైన వారితో కూడా శభాష్ అనిపించుకున్నారు. ఏ సమస్య వచ్చిన తను ముందుండి పరిష్కరించేవారిని అన్నారు. అలాగే ఎంపీటీసీగా మండలంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి కామ్రేడ్ రామస్వామి అని కొని యాడారు. కమ్యూనిస్ట్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివి రామస్వామికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పెదకొత్తపల్లిశాఖ కార్యదర్శి నలజర్ల శ్రీనివాసరావు , మారెళ్ళ గుంటపాలెంశాఖ కార్యదర్శి నల్లూరి రామారావు, నాతాని కొట్లింగం, పూనూరి లేవీ, మందా మునలంకయ్య, ఈసా సురేష్ ,కాకి రామాంజనేయులు , షేక్ ఖదీర్, పావులూరి అంజయ్యలు పాల్గొన్నారు.

నేడు ఏఐటీయూసీ విస్తృత సమావేశం

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం ఏరియా ఏఐటీయూసీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 22వ తేది ఉదయం 10 గంటలకు స్థానిక పూలసుబ్బయ్య శాంతి భవనంలో జరుగుతుందని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై వెంకటరెడ్డి, ఎస్‌కె కాశింలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్యకర్తలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ప్రజానాయకులను కాపాడుకోవాలి

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : నిరంతరం ప్రజా పోరాటాలు చేసిన నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు. గురువారం బల్లికురవ మండల సీపీఐ సీనియర్ నాయకులు తన్నీరు నరసింహం (పుట్టిగుడ్డివాడు) చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిని కలసి తనపై వారిగ్రామానికి చెందిన పోలినేని రామయ్య రూ. 2,00,000 తీసుకొని మోసం చేసి తనను బెదిరిస్తున్న దుండగుల భారీ నుంచి రక్షించాలని ఆర్డీఓ సత్యనారాయణకి సీపీఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరంగా బత్తుల శామ్యూల్, మేడ వెంకట్రావులు మాట్లాడుతూ మార్టూరు మండలం కొణిదెన గ్రామానికి చెందిన వల్లెపు నరసింహం పుట్టుకతో అంధుడు ఆయన ఎన్నో ప్రజా పోరాటాలు నడిపి, సీపీఐ నాయకుడుగా పేదప్రజలకు ఎన్నోసేవ చేసారన్నారు. అటువంటి సీపీఐ నాయకుడు వయస్సు మీద పడడంతో తనకున్న భూమిని అమ్మి రెండు లక్షల రూపాయలు పోలినేని రామయ్యకు ఇస్తే వారు ఆయనను మోసం చేసారన్నారు. ముసలి వయస్సు ఉన్న వ్యక్తిపై నీకు దిక్కున్న చోట చెప్పుకోమంటూ రూపాయి ఇచ్చేది లేదంటూ అధికార పార్టీ అండదండలతో ఉన్న మోసగాళ్లను చట్టప్రకారం శిక్షించి బాధితునికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీను, శీలం వెంకటేశ్వర్లు, రామేశ్వరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాలను కచ్చితంగా పాటిస్తూ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ అధ్యక్షతన మీడియా సర్టిఫికేషన్,మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ మాధ్య మాల్లో ప్రచారం చెయ్యడం జరుగు తుందని అన్నారు. ముఖ్యంగా మూడు అంశాల గురించి ఎంసిఎంసి దృష్టి పెట్టడం చాలా కీలకం అన్నా రు. అనుమతి తీసుకుని ప్రచురించిన, ముందస్తుగా అనుమతి లేకుండా ప్రచురించిన, రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ఇచ్చిన ఫిర్యాదులకు చెంది ప్రింట్ , ఎలక్ట్రా నిక్ మీడియాలో సామాజిక మాధ్య మాల్లో వస్తున్న వాటినీ గమనించాల్సి ఉంటుందన్నారు. ఆయా ప్రకటనలు, ప్రచార అంశాలు చెల్లింపు వార్తలు, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ఉల్లంఘన, ఖర్చుల వివరాలు ఆయా బృందాలకు నివేదికలను అందచే యాల్సి ఉంటుందనీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కనీసం 48 గంటల ముందుగా అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమేరకు నిర్ణీత ఫారం - ఏ ద్వారా ఎం.సి.ఎం.సి కమిటీకి సంబంధిత పత్రాలతో దర ఖాస్తు చేసుకోవాలన్నారు. మీడియా సర్టిఫికేషన్ ,మానిటరింగ్ కమిటి ఆధ్వర్యంలో పరిశీలన చేసి ధృవ పత్రం జారీ చేస్తారని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్ర సారం చేసే ప్రకటనలు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని తెలియ చేశారు. ప్రసారం చేసే వీడియో కంటెంట్‌లను గుర్తించడానికి, కంటెంట్‌లను నిశితంగా పరిశీలించి తదుపరి మాత్రమే అనుమతులు ఇవ్వ డం జరుగుతుందన్నారు. ప్రింట్ మీడి యా, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న ప్రకటనలను నిశితంగా పరిశీలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని విధి విధానాలను అనుసరించిన దర్వాత పత్రికలు, ఛానెల్ యొక్క ప్రమాణిక రేట్ కార్డుల ప్రకారం ఖర్చులను అభ్యర్థుల ఖాతాలకు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ జాన్సీ లక్ష్మి, మీడియా మోనిట రింగ్ నోడల్ అధికారి అర్జున్ రావు, జిల్లా ఆడిట్ అధికారి శంకర్ నారాయణరెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి భరద్వాజ్, జిల్లా యూత్ కోఆర్డి నేటర్ కమల్, డి.పి.ఆర్.ఓ రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అందరించేదే టీడీపీ

-నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రవికుమార్

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో బీసీలను అందరించన పార్టీ టీడీపీ అని ఇన్‌ఛార్జి రవికుమార్ అన్నారు. దర్శిలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దర్శి పట్టణ క్లస్టర్ పరిధిలోని జయహో బీసీ సభలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను అదిరించిన పార్టీ టీడీపీ, బిసిలు టిడిపికి వెన్నెముక లాంటి వారు, ముఖ్యమంత్రి పదవి తర్వాత అత్యున్నత మైన పదవి టీటీడీ చైర్మన్ పదవి బిసిలకు కేటాయించిన పార్టీ టీడీపీ, గతంలో టిడిపి ప్రభుత్వంలో బిసి, ఎస్సీలకు స్కాలర్ షిప్ అందించిన ప్రభుత్వం టీడీపీ, కానీ ఇప్పటి వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఇంట్లి ఒక్కరికి మాత్రమే ఇస్తుందని, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురాబోతున్నాం, ఎంతోమంది బిసిలను హత్యలు చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలో అవినీతి ఎక్కువై పోయింది, 56 కార్పొరేషన్లు బిసిలకు కేటాయించి కనీసం నిధులు కూడా ఇవ్వలేదు, బిసిలకు గతంలో మన ప్రభుత్వంలో ఎన్నో పథకాలు ఇచ్చాము కానీ ఇప్పటి వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని పథకాలు తిరిగి తీసుకువస్తాం, స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం, దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తే మన నియోజకవర్గ ప్రజలకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేవి, ముఖ్యంగా నగర పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించేలా చేసి అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, వైస్ చైర్మన్ తల్లారి కోటయ్య, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, పార్లమెంట్ బిసి కార్యనిర్వాహక కార్యదర్శి బెల్ల శ్రీను, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి మాదపాకుల శ్రీను, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పసుపులేటి చిరంజీవి, సీనియర్ నాయకులు పుప్పాల పాపారావు, , క్లస్టర్ ఇంచార్జి నారపుశెట్టి మధు, కౌన్సిలర్లు, బిసి నాయకులు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దారవీడులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్సీపాలెంలో ప్రతి ఇంటికి తిరుగు తూ బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను వారికి పంచుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో చేకూరే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గొట్టం శ్రీనివాస్ రెడ్డి గుమ్మ గంగరాజు జడ్డా రవి లింగాల అబ్రహం చంద్రగుంట్ల నాగేశ్వరరావు పోలరాజు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గౌరెడ్డి వివాహ వేడుకల్లో దద్దాల

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని లక్ష్మీ నరసాపురంలో రమణారెడ్డి కుమార్తె వివాహ వేడు కలలో కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కొల్లూరి రవికిరణ్ శర్మ తదితరులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

శాంతియుతంగా ఎన్నికలకు సహకరించాలి: సీఐ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఒంగోలు రూరల్ సీఐ టివిఎస్ అజయ్ కుమార్ కోరారు. ఉప్పుగుండూరు గ్రామంలో గురు వారం ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూ చించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి కి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీసులకు ప్రజలు సహకారం అందించా లని కోరారు. కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మనాయుడు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.